నిండుకుండలా జలాశయాలు

- పెరుగుతున్న వరద నీరు - తుంగభద్ర 26 గేట్లు, శ్రీశైలం 10 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/హొళగుంద

ఇటీవల కురిసిన వర్షాలకు జలాశయాలకు భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నాయి. దీంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. క్రమంగా వరద నీటి ప్రవాహం పెరుగుతుండటంతో శ్రీశైలం నుంచి 10 గేట్ల ద్వారా, తుంగభద్ర నుంచి 26 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దానికి తోడు ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు జలాశయాలకు వరద నీటి ప్రవాహం పెరుగుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 3,38,218 క్యూసెక్కులు చేరుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 స్పిల్ వే గేట్లు ఎత్తి 3,04,690 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,153 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టిఎంసిలు కాగా ప్రస్తుతం 197.46 టిఎంసిలుగా కొనసాగుతోంది. మరో వైపు తుంగభద్రకు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరిగింది. ఎగువ నుంచి 1,20,000 క్యూసెక్కుల నీరు తుంగభద్ర జలాశయంలోకి వచ్చి చేరుతోంది. దీంతో 26 గేట్లను 2 నుంచి 5 అడుగుల మేర ఎత్తి 1,27,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 74.679 టిఎంసిలుగా ఉంది. విజయనగర జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా హంపిలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

నంద్యాల జిల్లాలో రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జిల్లాలో వంకలు, వాగులు పొర్లిపొంగుతున్నాయి. నంద్యాల కుందూ నదిలో వరద ఉధృతి పెరుగుతోంది. ఆత్మకూరు పట్టణ సమీపంలోని భవనాసి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పగిడ్యాల మండల కేంద్రంలో కురిసిన వర్షానికి ప్రభుత్వ కార్యాలయాలు కుంటలను తలపిస్తున్నాయి. కర్నూలు జిల్లాలోనూ మంగళవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ముసురు వాన పడింది. కర్నూలు నగరంలోని ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు పారాయి. పలు ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

తుంగభద్రకు పొంచి ఉన్న ముప్పు

తుంగభద్ర జలాశయ భద్రతకు ముప్పు పొంచి ఉంది. కాలం చెల్లిన గేట్లు మొరాయిస్తుండటంతో ఎత్తడానికి, దించడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. తుంగభద్ర జలాశయంలో గత ఏడాది 19వ గేటు కొట్టుకుపోవడంతో ప్రస్తుత ఏపి జలవనరుల శాఖ సలహాదారులు, నీటిపారుదల రంగ నిపుణులు కన్నయ్య నాయుడుతో పాటు ఇతర నిపుణులు 33 గేట్లకు కాలం చెల్లినట్టు డ్యాం నిర్మాణం చేపట్టి ఇప్పటికి 67 ఏళ్ళ పూర్తయిందని గేట్ల కాల పరిమితి 35 నుండి 40 సంవత్సరాల వరకు మాత్రమే ఉంటుందని నిర్ధారించారు. వెంటనే పనులు ప్రారంభించేందుకు కృషి చేయాలని తుంగభద్ర డ్యామ్ అధికారులకు సూచించారు. గతంలో కేంద్ర నిపుణుల బృందం, ఏకే బజాజ్ కమిటీ కూడా అదే విషయాన్ని చెప్పాయి. దీంతో కొత్త గేట్ల తయారీ పనులకు టెండర్లు పిలిచారు. ఆ పనులను హర్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్ సంస్థకు అప్పగించారు. ఆ పనులు కర్మాగారంలో గడగ్‌లో సాగుతున్నాయి. అదే సమయంలో ఏడు గేట్లు ప్రమాదంలో ఉన్నట్లు తేలింది. 4, 11, 18, 20, 24, 27, 28 గేట్లు ఎత్తడానికి, దించడానికి వీలు లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఈ గేట్లు 3 నుంచి 4 అడుగుల మేర తెరచి ఉన్నాయి. వరద పెరిగితే మరింత ఎత్తే పరిస్థితి కనిపించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారు. గతేడాది లక్ష క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉన్న సమయంలో గేట్లు కొట్టుకుపోయాయి. ప్రస్తుతం వరద పెరుగుతుండటంతో ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

తుంగభద్ర జలాశయం

శ్రీశైలం డ్యాం నుండి దిగువకు విడుదలవుతున్న నీరు

ఉపాధి నిధులతో రోడ్డు నిర్మాణ పనులు

- కర్నూల్‌లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో అస్తవ్యస్తంగా తయారైన రోడ్ల పనులను ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కర్నూల్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కూడా చర్యలు చేపట్టాలని కోరారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న ఫ్లైఓవర్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్‌హెచ్‌కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. కర్నూలు నగరంలో పాతాళలు, కాకాటలను చెక్ట్ మెయిన్ రోడ్లలో గుంతలు పూడ్చే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే, కడప పరిధిలో 16 బ్లాక్ స్పాట్ల పనులు చేపట్టాలన్నారు. ప్రమాదాల నివారణకు వీలుగా ఆర్ అండ్ బి ద్వారా జరిగే పనులకు డిఎంఎఫ్ నుండి నిధులు మంజూరు చేశామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్అండ్‌బి ఎస్ఈని ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆలూరు నుండి కోడుమూరు రోడ్లలో పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయన్నారు. వాటిని పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఇన్‌స్టాల్ చేసిన సీసీ కెమెరాలలో కొన్ని నిర్వహణ లేదన్నారు. నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ట్రాఫిక్ రూల్ కి సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ముఖ్యమైన కూడలిలో వీడియో రూపంలో ప్రదర్శించడంతో వాహనాన్ని అందజేయాలని కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దన్న, ఏపిఎస్ఆర్‌టిసి ఆర్ఎం శ్రీనివాసులు, డిటిసి శాంత కుమారి, ఎన్‌హెచ్ పిడి అశోక్ కుమార్, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టాలి

జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీలు, కాలేజీలలో మత్తు పదార్థాల వినియోగాన్ని వర్క్ షాపులు, ర్యాలీలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... కేసీ కెనాల్, బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో రాత్రి సమయాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాలు, పై ఓవర్ ప్రదేశాల్లో నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. రైల్వే లోకల్ పోలీస్, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ సిబ్బంది టాస్క్ ఫోర్స్‌గా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధించిన వాల్ పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు.

కెడిసిఎంఎస్ హమాలీ ఆకస్మిక మృతి

- నివాళులర్పించిన సిఐటియు నాయకులు, ఈ.తాండ్రపాడు సర్పంచి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ఈ.తాండ్రపాడు గ్రామానికి చెందిన కెడిసిఎంఎస్ హమాలీ కార్మికుడు ఏసేపు మంగళవారం ఆకస్మిక మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ దేశాయ్, కర్నూల్ మండల అధ్యక్షుడు పి.బి హుస్సేనయ్య, ఓల్డ్ సిటీ అబ్దుల్ దేశాయ్, ఎస్ఎండి షరీఫ్, సి.నాగరాజ్, మహబూబ్ బాషా, ఈ.తాండ్రపాడు గ్రామ సర్పంచి ఎస్ బాలపీరలు హమాలీ ఏసేపు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏసేపు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తెకు ఈ మధ్యకాలంలో వివాహం చేశారు. మరో ఇద్దరూ కూతుర్లు చదువుతున్నారు. ఏసేపు కుటుంబానికి నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఏసేపు కెడిసిఎంఎస్ హమాలీ యూనియన్‌లో సుదీర్ఘ కాలంగా పని చేశారన్నారు. మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి అని, ఏదైనా పని అప్పగిస్తే ఎంత కష్టమైనా పూర్తి చేసేవారని కొనియాడారు. వారి వెంట హమాలీ యూనియన్ నాయకులు సి.నాగరాజు, ప్రకాష్, వెంకటేశ్వర్లు, శ్రీను, గోపాల్, మధు, సూరి, రాజు, మనీ, శివ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు, ఇన్‌సెట్‌లో ఏసేపు (ఫైల్)

కనికరమేది..?

- జిల్లాలో 5250 వికలాంగుల పింఛన్లు తొలగింపు
- అర్హులను తొలగించడం పట్ల ఆగ్రహం
- ఓర్వకల్లు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట వికలాంగుల ఆందోళన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వికలాంగుల పింఛన్లను కూటమి ప్రభుత్వం కనికరం లేకుండా తొలగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని అర్హతలు కలిగిన వికలాంగుల పింఛన్లను తొలగించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. పింఛన్ల తొలగింపునకు సంబంధించి లబ్ధిదారులకు ఇప్పటికే అధికారులు నోటీసులను అందజేస్తున్నారు.

కర్నూలు జిల్లాలో దాదాపు 5250 మంది వికలాంగులకు చెందిన పింఛన్లను తొలగించారు. ఈ పింఛన్ల తొలగింపునకు సంబంధించి నోటీసులను లబ్ధిదారులకు నేరుగా సచివాలయాల నుండి అందజేస్తున్నారు. ఒక్కసారిగా నోటీసులు అందుకున్న లబ్ధిదారులు అవాక్కవుతున్నారు. ఇన్నాళ్లపాటు పింఛన్ అందుకుంటున్న తమకు ఇప్పుడు అనర్హులుగా తేల్చడం పట్ల మండిపడుతున్నారు. వికలాంగుల కేటగిరీ కింద పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు సదరం సర్టిఫికెట్‌ను ప్రామాణికంగా తీసుకొని పింఛన్ అందజేస్తున్నారు. గతంలో జారీ చేసినటువంటి సదరం సర్టిఫికెట్లు తప్పుడుగా భావించి ప్రస్తుత కూటమి సర్కార్ పింఛన్లను తొలగించింది. నోటీసులు తీసుకున్న లబ్ధిదారులు నేరుగా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తుంటే మళ్లీ సదరం క్యాంపుకు వెళ్లి పరిశీలన చేసిన తర్వాతనే పింఛన్ పొందే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఓర్వకల్లులో లబ్ధిదారుల ఆందోళన : ఓర్వకల్ ఎంపీడీవో కార్యాలయం ముందు మంగళవారం పింఛన్ల తొలగింపుకు సంబంధించి నోటీసులు అందుకున్న వికలాంగులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మద్దతు తెలిపి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వికలాంగుల పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం తగదన్నారు. తొలగించిన పింఛన్లను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహబూబ్ బాషా, మద్దిలేటి, నాగన్న, శకునాల, కాల్వ, కన్నమడుకల తదితర గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న తొలగింపబడిన పింఛన్ బాధిత లబ్ధిదారులు

అన్యాయంగా పింఛన్ తొలగించారు

నేను పుట్టుక నుండే వికలాంగురాలిని. నా పింఛన్‌ను అన్యాయంగా తొలగించారు. గతంలో సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించిన సర్టిఫికెట్ ఆధారంగానే పింఛన్ పొందుతున్నాను. ఇప్పుడు మళ్లీ సదరం క్యాంపునకు వెళ్లి వైద్య పరీక్షలు చేసిన తర్వాతనే పునరుద్ధరిస్తారని చెప్పడం దుర్మార్గం.

- కానుగల లల్లి, శకునాల గ్రామం.

పింఛన్ల పునరుద్ధరణకు అప్పీల్ చేసుకోవాలి

వికలాంగుల కేటగిరీ కింద తొలగింపబడ్డ పింఛన్ లబ్ధిదారులు ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్లు అందజేసిన నోటీసులపై అప్పీల్ చేసుకోవాలి. వచ్చే నెల 25లోగా లబ్ధిదారులందరూ అప్పీలు చేసుకోవాలి. అనంతరం వారందరికీ సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాతనే పునరుద్ధరిస్తాం.

- వైవి రమణ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'భవన' సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - పత్తికొండ

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పత్తికొండలో ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధా కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి భవనంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాధాకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ లేబర్ ఆఫీస్ కేటాయించకపోవడం దురదృష్టకరమని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించి వారి సంక్షేమం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం పట్టణంలో గృహ నిర్మాణం కోసం రెండు సెంట్ల స్థలాన్ని కేటాయించాలన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులు, సిఐటియు నాయకులు ఆర్‌డిఒ డాక్టర్ భరత్ నాయక్ వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుగ్గెన్న, ఉపాధ్యక్షులు రాజు, వ్యకాస జిల్లా నాయకులు సిద్ధయ్య గౌడ్, సిఐటియు మద్దికెర మండల కార్యదర్శి రాముడు, మధు, కార్యదర్శి మంజు, నాగేంద్ర, భవన నిర్మాణ కార్మికులు ప్రసాద్, రాజు, సూరి, మహ్మద్, సంజప్ప, జాకీర్, వలీ, అబ్దుల్లా, మస్తాన్‌వలీ, సంజీవ్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేద క్షయవ్యాధి గ్రస్తులకు ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార కిట్లను సీనియర్ ఎగ్జిక్యూటివ్ కె.రాంబాబు, సీనియర్ ఇంజనీర్ ఎం.దినేష్ రెడ్డి సమక్షంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్, డిఎంహెచ్ఓ డాక్టర్ పి.శాంతి కళ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ మంగళవారం పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ డాక్టర్ పి. శాంతికళ మాట్లాడుతూ రూట్స్ ఫౌండేషన్ వారు 100 మందికి దాతృత్వంతో పోషకాహార కిట్లను ఆరు నెలల పాటు ఇచ్చేందుకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. క్షయ పట్ల అవగాహన పెంచుకొని, క్షయవ్యాధిగ్రస్తులను ఆదరించాలని వారిపట్ల వివక్ష, చిన్న చూపు తగదని వారితో స్నేహ సంబంధాన్ని కొనసాగించాలన్నా రు. జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టిబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ మాట్లాడుతూ 2027 నాటికి క్షయవ్యాధి అంతం చేయడమే లక్ష్యమని, జిల్లాను క్షయ రహితంగా రూపొందించడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. డిఎస్ఎంఒ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, డాక్టర్ మనోహర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లను అందజేస్తున్న వెంకటేశ్వర్లు, సాయి సుధీర్, డాక్టర్ శాంతికళ

చరిత్రకు సాక్ష్యం ఫొటో

- సమాచార శాఖ డిడి జయమ్మ

ప్రజాశక్తి-కర్నూలు జిల్లా పరిషత్

చరిత్రకు సాక్ష్యం ఫొటో అని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. డిడి జయమ్మ మాట్లాడుతూ కెమెరా కనుక్కున్న తర్వాత చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలోని ప్రజల పరిస్థితులు, ఇబ్బందులు, రాజరిక పాలన అన్ని ఎలా ఉండేది నాడు తీసిన ఫోటోల ద్వారా నేటి సమాజానికి తెలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి అంశం రేపటి తరానికి సాక్షి భూతంగా నిలుస్తుందన్నారు. అంతటి అందమైన దృశ్య కావ్యాలను బాధించే వ్యక్తులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. వారు ఎంతో ధైర్య, సాహసాలకు ఒడ్డి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను తమ కెమెరాలో బంధించి ప్రపంచానికి అందిస్తున్న యోధులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప, ఐజెయు జాతీయ సమితి సభ్యులు కె.నాగరాజు, ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఫొటో జర్నలిస్టులు రఫీ, అంజి, మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎపిపిజెఎ నూతన జిల్లా కమిటీ ఎన్నిక: ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నాయకల్లు సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా మోహన్ బాబు, సహాయ కార్యదర్శిగా శివయ్య శెట్టి, కోశాధికారి ఎస్ఎన్‌డి రఫీ, సభ్యులుగా బివి రెడ్డి, ఎండీ రఫీ, చంద్ర వంశీ, శేషగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు జిల్లా ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిపిఆర్ఒ కార్యాలయంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సమాచార శాఖ డిడి కె.జయమ్మ హాజరయ్యారు. ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ట్రెజరర్ రాము, సీనియర్ ఫొటోగ్రాఫర్లు కుమార్, కరణ్, మధు పాల్గొన్నారు.

కోడుమూరు (రూరల్) పట్టణంలోని ఎద్దుల కాంప్లెక్స్ ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం వేడుకలను కోడుమూరు ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్ గౌరవాధ్యక్షులు ఎద్దుల మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల చేసి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేసి కోడుమూరు స్నేహ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. **ఆలూరు** గెస్ట్‌హౌస్ ఆవరణలో లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఫొటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు బండారి వీరేష్, సీనియర్ నాయకులు హీరోలాల్, సీనియర్ ఫొటోగ్రాఫర్ మూర్తి, హుస్సేన్, గోపాల్, మచ్చ, ఉదయ్, అబ్దుల్ పాల్గొన్నారు.

సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న జయమ్మ

స్వచ్ఛ కార్మికులకు వేతనాలిచ్చి ఆదుకోండి : సిఐటియు

ప్రజాశక్తి - సిబెళగల్

స్వచ్ఛ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలిచ్చి ఆదుకోవాలని సిఐటియు డివిజన్ నాయకులు మోహన్ కోరారు. మంగళవారం ఎంపిడిఒ రాణెమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 8 నెలలుగా వేతనాలు లేక కుటుంబం గడవడం కష్టంగా ఉందని తెలిపారు. గతంలో కార్మికుల ఖాతాలోకి నేరుగా వేతనాలు వచ్చేవని, ప్రస్తుతం సర్పంచుల ఖాతాలో నుంచి ఇవ్వాల్సి వస్తోందని చెప్పారు. సర్పంచులు రాజకీయం చేస్తున్నారని, రాజకీయ వేధింపులు ఆపి పొట్టకొట్టకుండా న్యాయం చేయాలని కోరారు. జనాభా ప్రకారం కార్మికులను నియమించాలని, పని ప్రదేశంలో శుభ్రత కిట్లు ఇవ్వాలని తెలిపారు.

డ్రగ్స్‌ను సమాజం నుంచి పారదోలండి

- ఇన్‌ఛార్జీ వీసీ షావలీ ఖాన్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి పారదోలాలని, విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని ఇన్‌ఛార్జీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ పిఎస్.షావలీ ఖాన్ తెలిపారు. మంగళవారం స్థానిక ఉర్దూ యూనివర్శిటీలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' గోడపత్రికను షా వలీఖాన్, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ విడుదల చేశారు. ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పాల్ కృపాకర్, డాక్టర్ ఎస్ఎస్.మొయినుద్దీన్ హుస్సేని పాల్గొన్నారు.

గోడపత్రికను విడుదల చేస్తున్న వీసీ

నాన్ లేఅవుట్ ప్లాట్ల రెగ్యులరైజ్‌కు సువర్ణావకాశం

- కుడా ఛైర్మన్ సోమిశెట్టి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఎవరైతే నాన్ లేఅవుట్ ప్లాట్లు వేశారో అట్టి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం జీవో విడుదల చేసిందని, 90 రోజుల పాటు నాల్ లేఅవుట్ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రెవెన్యూ డివిజన్ల వారీగా పంచాయతీ సెక్రటరీల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగానే ఈ రోజు నంద్యాల డివిజన్ పరిధిలోని పంచాయితీ కార్యదర్శుల సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని సెనిటరీ హాల్‌లో నిర్వహించామన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి ఆదాయం తీసుకొచ్చే పని చేయాలని, తమ పరిధిలో నాన్ లేఅవుట్ ప్లాట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకుల నుంచి ఒత్తిళ్లు వస్తే తమ దష్టికి తీసుకురావాలని, అట్టి వారికి కుడా అండగా ఉంటుందని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ప్లాట్లు వేసిన వారు ఎవరైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఎల్ఆర్ఎస్ స్కీం లాభాలను పాంప్లెట్లు, మైక్ సిస్టం ద్వారా, బ్యానర్ల ద్వారా పబ్లిసిటి చేయడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకుంటే స్థలం యజమానులకు బ్యాంకు లోన్లు ఇస్తాయని, కరెంట్, నీటి సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పేదలకు న్యాయం చేయాలి

- తహశీల్దార్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

గొందిపర్ల చిప్పర్ హౌస్ స్థలంలో కొట్టాలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రామకృష్ణ కర్నూల్ రూరల్ తహశీల్దార్ రమేష్ బాబుకు విన్నవించారు. మంగళవారం బాధితులతో కలిసి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ గొందిపర్ల గ్రామంలోని 106 సర్వే నంబర్ చిప్పరౌస్ ప్రభుత్వ స్థలంలో గత 40 సంవత్సరాల నుండి పేదలు కొట్టాలు వేసుకుని జీవిస్తున్నారన్నారు. అనేక సమస్యలలో జీవిస్తున్న ప్రజలకు ప్రభుత్వం రేషన్ కార్డులు,కరెంటు మీటర్లు కూడా బిగించిందని తెలియజేశారు. కానీ ఇప్పటివరకు వారికి హక్కుదారులుగా మారే అవకాశం కల్పించలేదని అన్నారు. తమరైన జోక్యం చేసుకుని వారికి పట్టాలు మంజూరు చేసి హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారి ఇళ్ల మధ్య పెరిగిన కంప చెట్లు పిచ్చి మొక్కలను తొలగించి పాములు, తేళ్లు ఇతర కీటకాల నుండి రక్షణ కల్పించాలని అన్నారు. తహసిల్దార్ స్పందించి వెంటనే ఆ స్థలాన్ని పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల నాయకులు రాఘవేంద్ర, శ్రీరాములు వెంకటేశ్వర్లు, బాధిత ప్రజలు ఉన్నారు.

'25న కలెక్టరేట్ వద్ద ధర్నా'

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

రజకులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈనెల 25న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్ కోరారు. మంగళవారం కర్నూలు మండలం గార్గేయపురం, పడిదెంపాడు గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని బీసీ తరగతుల వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని, బీసీ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీఇచ్చారని తెలిపారు. జిఒ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీ దోభీ పోస్టులను భర్తీ చేస్తామని.. లాండ్రీ షాపులకు, దోభీఘాట్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. మోసపూరిత మాటలను పక్కనపెట్టి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సి.ఎల్లయ్య, సంజీవ్ పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే బీవీ - అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో ఎమ్మెల్యే బీవీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనాలు, అనుమతుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం ఎమ్మిగనూరులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ఘాట్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. ఘాట్ వద్ద లైటింగ్స్, క్రేన్లు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే గణేష్ మండపాల దగ్గర డిజెలు తక్కువ సౌండ్‌తో పాటలు పెట్టాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, రూరల్, పట్టణ సిఐలు మధుసూదన్ రావు, శ్రీనివాసులు, విద్యుత్ అధికారి నాగేంద్ర ప్రసాద్, ఎఇ ప్రసన్న ఆంజనేయులు, టిడిపి పట్టణ అధ్యక్షులు మహేష్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ గిరి, ఉత్సవ కమిటీ సభ్యులు శివకుమార్, నరసింహులు, సత్యనారాయణ రెడ్డి, రామకృష్ణ తెలుగు రాముడు, వీరేష్ పాల్గొన్నారు.

సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలన్నింటినీ సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఎంపిడిఒ అల్లాబకాష్ తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఒ నాగరాజు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్, ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సర్వేలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చిన అర్జీలకు ఎక్కువ సమయం తీసుకోకుండా సమాచారం ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు బాలన్న, ప్రమీల, జయరాం నాయక్, నరేంద్ర, సిసింద్రీ, సురేంద్ర, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

ఏరూరులో 'పొలం పిలుస్తుంది'

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని ఏరూరు గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రంగస్వామి ఆధ్వర్యంలో మంగళవారం 'పొలం పిలుస్తుంది' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ శ్రీరామ్ ప్రవీణ్ మాట్లాడారు. మిరపలో అధికంగా నీరున్న పొలాల్లో 19:19:19, పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. నారుకుళ్లు, మొదళ్ల కుళ్లు తెగులు నివారణకు కబేడిజమ్ 1 గ్రాము మాంకోజెబ్ 2 గ్రాములు లేదా 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొదళ్లు తడిసేలాగా పిచికారి చేయాలన్నారు. కంది పొలాల్లో అధికంగా నిలిచిన నీటిని తీసేయాలని, 19:19:19, పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వరి నారుమడిలో పైన ఆకులు పసుపు రంగుకు మారితే అన్నభేది 5 గ్రాములు లీటరు నీటిలో, నిమ్మొప్పు లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఎఇఒ రమాదేవి పాల్గొన్నారు.

యాటకల్లు బ్రిడ్జిని నిర్మించాలి

- కలెక్టర్‌కు ఎమ్మెల్యే విరుపాక్షి వినతి

ప్రజాశక్తి - ఆస్పరి

వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని యాటకల్లు సమీపంలో ఉన్న బ్రిడ్జిని నిర్మించాలని ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు. మంగళవారం కర్నూలు నగరంలో కలెక్టర్ రంజిత్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండలంలో కురుస్తున్న వర్షాలకు యాటకల్లు బ్రిడ్జి కూలిపోయిందని, యాటకల్లు, దొడగొండ, తొగలగల్లు, కలపరి, కైరుప్పల, కారుమంచి, బైలు పత్తికొండ, డి.కోటకొండ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. విద్యార్థులు చదువుకోవడానికి ఆస్పరికి రావాలంటే కైరుప్పల, బిల్లేకల్లు, అట్టేకల్లు మీదుగా రావాలన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

నీటి సమస్యను పరిష్కరించాలి : వర్షాలు కురుస్తున్నప్పటికీ మండలంలో నీటిసమస్య పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు. నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన మండలం ఆస్పరి అని, ఆస్పరిలో స్టోరేజ్ సంపు ఏర్పాటు చేసి పందికోన రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా మండలానికి సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ... సంబంధిత అధికారుల నుంచి సమాచారం తీసుకుని నీటి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేవనకొండ జడ్‌పిటిసి కిట్టు పాల్గొన్నారు.

అధిక వర్షాలతో రైతు కుదేలు...

- వర్షపు నీటిలోనే పంట పొలాలు - రాలుతున్న పూత, పిందె

ప్రజాశక్తి - దేవనకొండ

పత్తి పంటలో నిలిచిన వర్షపు నీరు

అధిక వర్షాలతో రైతులు కుదేలవుతున్నారు. పంట పొలాల్లో వర్షపు నీరు చేరడంతో మొక్కలు కుళ్లిపోతున్నాయి. వర్షాలతో పూత, పిందె రాలుతున్నాయి. రైతులు గత కొన్నేళ్లుగా అతివృష్టి, అనావృష్టితో నష్టపోతూనే ఉన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రైతులు వేరుశనగ, పత్తి, టమోటా, ఆముదం వంటి పంటలు సాగు చేశారు. ఏపుగా పెరిగిన పంట పొలాలను చూసి రైతులు మురిసిపోయారు. గత 20 రోజులుగా కుండపోతగా, ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పొలాల్లో నీరు చేరింది. పంట పొలాలు దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో అత్యధికంగా 40 వేల ఎకరాల్లో పత్తి, 12 వేల ఎకరాల్లో వేరుశనగ, 3 వేల ఎకరాల్లో ఆముదం, 2 వేల ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశారు. అత్యధిక విస్తీర్ణంలో పత్తి పంట సాగు చేసిన రైతుల కళ్ల ఎదుటే పూత, పిందె, కాయ రాలిపోతుండడంతో పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని లబోదిబోమంటున్నారు. ఎకరా పత్తి పంట సాగు చేసేందుకు పొలం దున్నకాలు, విత్తనం నాటడం, కలుపులు, పిచికారి మందులు, పైరు పెరగడానికి వేసే మందులు, అంతర్గత సేద్యాలతో కలిపి రూ.50 వేలు ఖర్చు అవుతోంది. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వర్షపు నీరు నిల్వ ఉంటూ పంటలు దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. వేరుశనగ, ఆముదం, టమోటా పంటలు కూడా అధిక వర్షాలతో దెబ్బతినడంతో పూర్తిగా నష్టపోయామని, పాలక ప్రభుత్వాలు స్పందించి సంబంధిత రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో పంట పొలాలను పరిశీలించి పంటనష్టం అంచనా వేసి నివేదికను తయారు చేయాలని రైతుల కోరుతున్నారు.

వర్షపు నీరు నిలవడంతో నష్టపోయాను

- రైతు ఉప్పర శీను, దేవనకొండ

నాకున్న మూడెకరాల పొలంలో పత్తి పంటను సాగు చేశాను. వర్షాలు అధికంగా కురుస్తుండడంతో పొలంలో వర్షపు నీరు నిలిచి పంట దెబ్బతినడంతో నష్టపోయాను. మూడెకరాల పత్తి పంటకు రూ.లక్ష దాకా పెట్టుబడి పెట్టాను. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. వర్షాలతో దెబ్బతిన్న పంటను పరిశీలించి పరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

పూత, పిందె రాలి పత్తి మొక్కలు ఎర్రబడ్డాయి

- రైతు సుదర్శన్, దేవనకొండ

నాకున్న రెండెకరాల్లో పత్తి పంటను సాగు చేశాను. పంట చేతికొచ్చే సమయంలో గత 20 రోజులుగా అధిక వర్షాలు కురుస్తున్నాయి. పత్తి మొక్కలు ఎర్రబడి పూత, పిందె, కాయ రాలిపోయి పంట దెబ్బ తినింది. నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి.

వర్షానికి కూలిన ఇల్లు

ప్రజాశక్తి - నందవరం

గత 20 రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇల్లు కుప్పకూలింది. నందవరం గ్రామం కోట వీధిలో చాకలి ముత్తు ఇల్లు మంగళవారం తెల్లవారుజామున కుప్పకూలింది. వర్షం కురుస్తుండడంతో గోడలోకి నీరు దిగి ఇల్లు పడిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇంటి యజమాని నిరుపేద. ఆయనకు ముగ్గురు సంతానం. అప్పుల భారంతో ఆయన తన భార్యతో కలిసి హైదరాబాద్ వలస వెళ్లారు. ఇంటి పక్కన వారు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేశారు. ఇద్దరు కూతుళ్లకు పెళ్లిళ్ల చేయడంతో అప్పుల పాలయ్యామని బాధితుడు ముత్తు వాపోయారు. తమ కుమారుని చదువు, కుటుంబ పోషణ కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. తమ పేరు మీద ఒక సెంటు పొలం కూడా లేదని, ఆర్థిక భారంతో సతమతమవుతున్న తమకు ఇల్లు పడిపోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందని కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

నందవరంలో కూలిన ఇల్లు

ఇల్లు కూలింది.. సాయం చేయండి

- బాధితురాలు బుజ్జమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో కూలిన ఇల్లు

కురుస్తున్న వర్షాలతో ఇల్లు కూలిపోయిందని, సహాయం చేయాలని పట్టణంలోని అరుణ్ జ్యోతి నగర్‌కు చెందిన బుజ్జమ్మ కోరారు. మంగళవారం ఆమె మాట్లాడారు. నివాసం పూర్తిగా పడిపోయిందని, ఉండడానికి నీడ లేక ఆరు బయటే ఉంటున్నామని వాపోయారు. 'అయ్యా.. ఎమ్మెల్యే సారు, కమిషనర్ సార్.. దయ చూపండి' అంటూ కోరారు. వారం రోజులుగా పట్టణంలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఉన్న గూడు పూర్తిగా కూలిపోయి నిరాశ్రయులుగా మిగలామని తెలిపారు. తనకు భర్తలేరని, ఒంటరి మహిళ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నానని చెప్పారు. గూడు పూర్తిగా కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆరు బయటే వంట చేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి సహాయం అందించి శాశ్వత గృహం నిర్మించి ఇవ్వాలని కోరారు.

గుండెపోటుతో మహిళ మృతి

ప్రజాశక్తి - ఆస్పరి

సావిత్రమ్మ (ఫైల్)

ఆస్పరి గ్రామానికి చెందిన కొత్తగొల్ల సావిత్రమ్మ (46) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... మధ్యాహ్నం గుండెల్లో నొప్పిగా ఉందని సావిత్రమ్మ భర్త రంగన్నకు చెప్పడంతో హుటాహుటిన ఆస్పరి ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు. మృతురాలికి భర్త కొత్త గొల్ల రంగన్న, ఇద్దరు కుమారులు ఉన్నారు.

బిచ్చగాళ్లు అనుకున్నారా..?

- అందని యూరియా - ఎఒ శేషాద్రిపై రైతుల ఆగ్రహం..!

- పత్రికల్లో వార్తల వల్ల యూరియా రావడం లేదు..! - మీడియాపై ఎఒ చిందులు

ప్రజాశక్తి - కౌతాళం

రైతులు యూరియా కోసం తిరిగి అలిసిపోతున్నారు. యూరియా అందకపోవడంతో రైతులు ఎఒ శేషాద్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్రికల్లో వార్తలు రావడం వల్ల యూరియా రావడం లేదని మీడియాపై ఎఒ చిందులు తొక్కారు. ఈ సంఘటన మంగళవారం కౌతాళం మండలంలో చోటు చేసుకుంది.

ఎఒ కార్యాలయం వద్ద ఉన్న రైతులు

యూరియా రైతులకు కంటి నిండా నిద్ర లేకుండా చేస్తోంది. తెల్లారితే పొలం పట్టాదారు పాసు పుస్తకాలు చేతపట్టుకొని మండల కేంద్రానికి వస్తున్నారు. రైతు సేవా కేంద్రం, ఎఒ కార్యాలయం, సహకార సంఘం చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోతున్నారు. నెల రోజులైనా ఒక్క బస్తా యూరియా కూడా అందడం లేదని రైతులు వాపోతున్నారు. వరి, పత్తి, మిరప తదితర పంటలు సాగు చేసి రెండు నెలలు కావస్తున్నా పంటలకు ఎరువులు వేయలేదని రైతులు తలలు పట్టుకుంటున్నారు. అధికారులు మాత్రం కరుణించడం లేదు. యూరియా కోసం 'బిచ్చగాడి' పరిస్థితి అయిందని చిన్న, సన్నకారు రైతులు వాపోతున్నారు. మంగళవారం ఎఒ శేషాద్రి వెంట (ఎక్కడ ఉంటే అక్కడికి) యూరియా కోసం రైతులు రోడ్డుపై తిరిగారు. రైతుల పరిస్థితి చూసిన ప్రతి ఒక్కరూ రైతులకు ఎన్ని కష్టాలు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

మండలంలోని సులేకేరి, బంటకుంట, హాల్వి, లింగాలదిన్నె, కాత్రికి, మేళిగనూర్, కుంటనహాళ్, కౌతాళం తదితర గ్రామాల నుంచి ఉదయం 6 గంటలకే కౌతాళంలోని రైతు సేవా కేంద్రం వద్దకు చేరుకున్నారు. పొలం పట్టాదారు పాసు పుస్తకాలు జమ చేసి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. 11 గంటలకు వచ్చిన ఎఒ శేషాద్రి 'ప్రస్తుతం కౌతాళం రైతులకు మాత్రమే యూరియాను అందిస్తాం. ఇతర గ్రామాలకు అందించలేం' అని తేల్చి చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారు. నెల రోజులు, 15 రోజుల నుంచి తిరుగుతున్నామని, ఇప్పుడు లేదని చెబితే తమ పరిస్థితి ఎలా అని శేషాద్రిని నిలదీశారు. 'పై నుంచి యూరియా రాకపోతే నేనేమీ చేయాల'ని రైతులకే ఎదురు ప్రశ్నలు వేయడంతో అక్కడ ఉన్న రైతులు అవాక్కయ్యారు. యూరియాను అందించేంత వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని రైతులు వాగ్వాదానికి దిగడంతో అక్కడ ఫొటోలు, వీడియో తీస్తున్న పాత్రికేయులపై శేషాద్రి బుసలు కొట్టారు. 'మీరు పేపర్లలో వార్తలు రాయడం వల్ల మండలానికి యూరియా రావడం లేద'ని చిందులు వేశారు. చివరికీ రైతులకు రేపటిలోపు యూరియాను అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరుత్సాహంతో వెనుదిరిగారు.

ఎరువుల కోసం నిద్ర పట్టడం లేదు

- రైతు హుస్సేని, సులేకేరి

యూరియా అందకపోవడంతో రాత్రి నిద్ర పట్టడం లేదు. 15 రోజుల నుంచి తిరుగుతున్నా యూరియా అందడం లేదు. వ్యవసాయ అధికారులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. గ్రామానికి పంపించాను కదా తీసుకోలేదా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. యూరియా అందితే మేము కార్యాలయం చుట్టూ ఎందుకు తిరుగుతాం.

ఒక్క బస్తా కూడా ఇవ్వడం లేదు

- మహిళా రైతు శివమ్మ

నెల రోజుల నుంచి యూరియా కోసం అధికారుల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఒక్క బస్తా కూడా అధికారులు ఇవ్వడం లేదు. వ్యవసాయ పనులు మానుకొని ఎరువుల కోసం తిరగాల్సిన దుస్థితి రైతులది. ఇలా అయితే వ్యవసాయం చేసేదెలా. రైతుల గురించి పట్టించుకునే నాయకుడే కరువయ్యారు. చాలామంది రైతుల పరిస్థితి ఇదే.

'ఉచిత బస్సు' ఉత్తిదే

- అంతర్రాష్ట్ర సర్వీసుల పేరుతో నగదు వసూలు

ప్రజాశక్తి - నందవరం

మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం ఉత్తిదే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతర్రాష్ట్ర సర్వీసు పేరుతో మహిళల దగ్గర నగదు వసూలు చేస్తున్నారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం ఇటీవల ప్రారంభించింది. ప్రస్తుతం నందవరం మండలంలో ఆ పథకం కనిపించడం లేదు. బస్సులో ఆధార్ కార్డు తీసుకెళితే ఆధార్ కార్డు చెల్లదు, నగదు చెల్లించి టికెట్ తీసుకోవాలని కండక్టర్లు ఖరాకండిగా చెబుతున్నారు. మహిళలకు 'ఉచిత బస్సు సౌకర్యం ఉంది కదా' అని కండక్టర్‌ను అడిగితే.. 'మాకేమి తెలియదు. డబ్బులు ఇవ్వాల్సిందే' అంటూ సమాధానం ఇస్తున్నారు. ఎమ్మిగనూరు నుంచి నాగలదిన్నె వరకు ఒక్క ఫ్రీ బస్సును మాత్రమే కేటాయించినట్లు సమాచారం. అది ఎప్పుడు వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మహిళలు బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురుచూస్తుండగా వారికి వింత అనుభవం ఎదురవుతోంది. దగ్గరకొచ్చే ప్రతి బస్సుపైనా 'అంతర్రాష్ట్ర సర్వీసు' అని బోర్డు పెట్టారు. ఆ బోర్డు ఉన్న బస్సులో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఈ పథకం అమలులో ఉంది. వారి రాష్ట్ర సరిహద్దు ప్రాంతం వరకు అక్కడి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతినిచ్చింది. ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం ఇదేం న్యాయమంటూ మహిళలు విమర్శిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందల సంఖ్యలో నిత్యం మహిళలు ప్రయాణిస్తూ ఉంటారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు వరకు ప్రతి బస్సులోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

పరిస్థితిని ఉన్నతాధికారులకు వివరిస్తాం

- మద్దిలేటి నాయుడు, డిపో మేనేజర్, ఎమ్మిగనూరు

ప్రస్తుతం మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి మండలానికి ఒక బస్సును కేటాయించాం. మండలంలో నెలకొన్న పరిస్థితిని ఉన్నతాధికారులకు వివరిస్తాం.

అంబులెన్స్‌ను ఢీకొన్న లారీ

- అంబులెన్స్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

నుజ్జునుజ్జయిన అంబులెన్స్

అంబులెన్స్‌ను లారీ ఢీకొట్టిన ఘటన గోనెగండ్ల గ్రామ శివారులోని భారత్ గ్యాస్ గోదాం దగ్గర ఎమ్మిగనూరు, కర్నూలు ప్రధాన రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో అంబులెన్స్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఎమ్మిగనూరుకు చెందిన ఖతాల్ హుస్సేన్ (30) అంబులెన్స్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి ఎమ్మిగనూరు ప్రయివేట్ ఆస్పత్రి నుంచి రోగిని మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తిరిగి కర్నూలు నుంచి ఎమ్మిగనూరు వస్తుండగా గోనెగండ్ల గ్రామ శివారులో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడ మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు డ్రైవర్ సీట్‌లోనే ఇరుక్కుని మృతి చెందిన ఖతాల్ హుస్సేన్‌ను బయటకు తీసి ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

హుస్సేన్ (ఫైల్)

ఖతాల్ హుస్సేన్ మృతి బాధాకరం : సామాజిక సేవలో తనవంతుగా ఖతాల్ హుస్సేన్ సుమారు సంవత్సర కాలంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ తరపున అంబులెన్స్ డ్రైవర్‌గా సేవలందిస్తున్నారు. ఎవరు ఆపదలో ఉండి ఎప్పుడు పిలిచినా లాభాపేక్ష లేకుండా యూనియన్ నిర్ణయించిన ధరలకే అంబులెన్స్ నడుపుతూ సేవలందించారు. అలాంటి మంచి వ్యక్తి ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం. ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా అధ్యక్షులు షబ్బీర్ కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని, జాప్యం చేస్తే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి శశిధర్ హెచ్చరించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. పట్టణంలో డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. లేకపోతే ఈనెల 25న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్‌ఎఫ్ఐ నాయకులు ఉమాకాంత్, సీను, ఖాసీం, చరణ్, గర్జప్ప, అలీ బాష, రిషి పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ధర్నా చేస్తున్న నాయకులు

రాయ నగర్ వైపు కన్నెత్తి చూడాలి

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల్లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు అటువైపు దృష్టి సారించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. మంగళవారం పట్టణంలోని రాయ నగర్‌లో ఆమె పర్యటించారు. అక్కడ నెలకొన్న సమస్యలను మహిళలు ఆమె దృష్టికి తెచ్చారు. చిన్నపాటి వర్షమొచ్చినా వంకల్లో నీళ్లు పొంగిపొర్లి ఇళ్ల మధ్యలోకి వస్తున్నాయని వాపోయారు. మురుగునీరు మధ్యనే నడుస్తూ అవస్థలు పడుతున్నామని తెలిపారు. మరుగుదొడ్లు లేక ముళ్లపొదల్లోకి అవసరాలు తీర్చుకునేందుకు వెళ్తున్నామని వాపోయారు. ఎవరు వచ్చినా తమ సమస్యలు తెలుసుకుని వెళ్లడమే తప్ప పరిష్కరించడం లేదని కాలనీవాసి శ్రీలక్ష్మి తెలిపారు. అనంతరం కృష్ణమ్మ మాట్లాడారు. మరుగుదొడ్ల సమస్య చాలా తీవ్రంగా వేధిస్తోందని, సామూహిక మరుగుదొడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. డ్రెయినేజీ, సిమెంట్ రోడ్లు లేకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. కాలనీవాసులు మాట్లాడుతూ... కాలనీలో ప్రవహిస్తున్న మురుగు వంకకు ప్రహరీ నిర్మాణం చేపట్టకపోవడంతో పొంగి ఇళ్ల మధ్యలోకి నీరు వస్తోందని చెప్పారు. మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని, సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. వంకపై రాకపోకలు సాగించేందుకు తాత్కాలికంగా ఇనుప పైపులు వేయించి దారి ఏర్పాటు చేయించాలని కోరారు. వీధిలైట్లు లేకపోవడంతో చీకటిలో విషపురుగులు సంచరిస్తున్నాయని, భయాందోళన గురవుతున్నామని తెలిపారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధి లైట్లు వేయించాలని కోరారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి కృష్ణమ్మ హామీఇచ్చారు.

గుడిసె ఆది కృష్ణమ్మకు సమస్యలు విన్నవిస్తున్న మహిళలు

'పింఛను'కు ఇబ్బందుల్లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



వికలాంగుల సదరన్ సర్టిఫికెట్లను పునః పరిశీలించి పింఛనుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడారు. అనర్హత పేరుతో అర్హత కలిగిన లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని, వారి తరపున ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. వంద శాతం అంగ వైకల్యం ఉన్నప్పటికీ ప్రస్తుతం విచారణ పేరుతో 40 శాతం కూడా లేదని నిర్ధారణ చేసి పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా గతంలో ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలను పునఃపరిశీలించి, తొలగించిన పింఛనుదారులు పింఛను పొందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

నదిలో పెరుగుతున్న నీటి ఉధృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం వద్ద తుంగభద్ర నదీతీరంలో నీటి ఉధృతి పెరుగుతోంది. కర్ణాటక రాష్ట్రం హోస్పేట్ డ్యాం నుంచి తుంగభద్ర నది దిగువకు సుమారు 1.50 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పుష్కర ఘాట్లు నీటిలో మునిగి పోగా గంగమ్మ గుడి చుట్టూ నీరు చేరింది. ఉదయానికి నీటి పారుదల ఇంకా పెరగవచ్చని అధికారులు తెలిపారు. మంగళవారం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు నది ప్రవాహాన్ని పరిశీలించారు. భక్తులు, గ్రామస్తులు, పుట్టి నిర్వాహకులు, చేపల వేటకు వెళ్లే జాలర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదీతీరంలో పోలీసు భద్రతపై సిఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ పీఠాధిపతులకు వివరించారు. స్నానాల కోసం వచ్చిన భక్తులకు షవర్ల ద్వారా చేయాలని సూచించాలని పోలీసు సిబ్బంది, శ్రీమఠం సెక్యూరిటీ సిబ్బంది సూచించాలని, నదీతీరంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. **కౌతాళం** మండలం మేళిగనూరు, నదిచాగి, కుంబాలనూరు, కుంబాలనూరు క్యాంపు, మురళి, గుడికంబాలి, వల్లూరు గ్రామాల పరిధిలోని నదీతీరంలో ఉన్న పంట పొలాలు నీట మునగడంతో రైతులకు కష్టాలు వచ్చి పడ్డాయి. రైతులు పొలాలకు సాగునీటి కోసం బిగించుకున్న విద్యుత్ మోటార్లు నీట మునిగాయి. కొంతమంది రైతులు విద్యుత్ మోటార్లను ఒడ్డుకు చేర్చడానికి ఎన్నో కష్టాలు పడుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

మంత్రాలయంలో పరిశీలిస్తున్న పీఠాధిపతులు, పోలీసులు



కౌతాళం : నీటమునిగిన పంట పొలాలు

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.1401/2023

బి.గిద్దయ్య. ...వాది

-వర్సెస్-

ఇ.సి.మల్లికార్జుశెట్టి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

ఇ.సి.మల్లికార్జుశెట్టి తండ్రి లక్ష్మినారాయణశెట్టి, ఇంటి.నెం.2-2-6-11, ప్లాటు నెం.9, బైరెడ్డి ఫంక్షన్ హల్ దగ్గర,బాలాజీనగర్, కర్నూలు సిటి.

పై నెంబరు దావా లో వాది,ప్రతివాది నుండి రావలసిన దావా మొత్తము ఇందుపై ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 18-09-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారికోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 18-9-2025

కె. లోకేశ్వరరెడ్డి, వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.681/2024

బి.గిద్దయ్య. ...వాది

-వర్సెస్-

టి.సింధుజోష్. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

టి. సింధుజోష్ తండ్రి లేటు టి.రాజు, ప్రైవేటు ఎంప్లాయి,ఇంటి.నెం.87-108, కమలనగర్, కర్నూలు సిటి.

పై నెంబరు దావా లో వాది,ప్రతివాది నుండి రావలసిన దావా మొత్తము ఇందుపై ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 03-09-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారికోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 03-9-2025

కె. లోకేశ్వరరెడ్డి, వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.1188/2022

కె.జగదీశ్వరయ్య. ...వాది

-వర్సెస్-

యన్.నాగరాజు
పోతివారసులు యన్.అరుణ వాగైరా. ...ప్రతివాదులు

1,2,3 ప్రతివాదులకు దావా సమన్లు

1.యన్.అరుణ భర్త లేటు యన్.నాగరాజు, వయస్సు 52 సం.లు,
2.యన్.సందీప్ తండ్రి లేటు యన్.నాగరాజు, వయస్సు 25 సం.లు,విద్యార్థి,
3.యన్.సాయి తండ్రి లేటు యన్.నాగరాజు, వయస్సు 22 సం.లు,విద్యార్థి,
అందరి నివాసం:ఇంటి.నెం.బి-795, స్కందహిల్స్, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు మండలం మరియు జిల్లా.

పై నెంబరు దావా లో వాది,ప్రతివాదుల నుండి దావా మొత్తము రూ.1,71,733/-లు,ఇందుపై ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ఇందులో 1,2,3 ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 15-09-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 15-09-2025

శ్రీ బద్దల వెంకటేశ్వర్లు, శ్రీ బద్దల లక్ష్మినారాయణ, శ్రీ బాబసాహెబ్, వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION): ADONI.

I.P. No. 22/2025.

Between:
T. Mohammed Sadiq, Son of Mohammed Hussain, Muslim, aged about 40 years, R/o H. No. 23/221/2, Karvanpet, ADONI Town, Kurnool Dist.
Cell No. .... Petitioner/Debtor.

AND

1. Ramakrishna, 2. Chanti, 3. Eranna, 4. Lakshman, 5. Peddayya, 6 Javeed, 7. Nasir, 8. Ishaq, 9. Murli, 10. Naga, 11. Tukaram, 12. Kateef Bhai, 13. Guru Reddy, 14. Ramakrishna Chitti, 15. Zakir Bhai, 16. Avva, 17. Sri Kumar, 18. Murli, 19. Venkatesh Goud, 20. Anand Kumar, 21. Ramanji Nayak, 22. Govindu, 23. Diwan Bhai, 24. Khaleel, 25. Shaheda Aapa, 26. Chand, 27. Chand Finance, 28. Mastan, 29. Taher, 30. Harri, 31. Khaleel Bhai, 32. Nagaraj, 33. Eranna, 34. Nagaraju, 35. Venkatesh, 36. Dawood, 37. Mulla Chand, 38. Iqbal Siruguppa, 39. Altaf, 40. Nabi Sunar, 41. Taher, 42. Azher, 43. KSV Jeelan, 44. Shaheen Aapa,
All are Majors and residents of ADONI Town, Kurnool Dist., A.P.
... Respondents/Creditors.

GENERAL NOTICE

Whereas the above named Petitioner has filed the above I.P. against the Respondents in this Hon'ble Court to declare the Petitioner as an Insolvent and allow the above petition accordingly. The above case is posted to 09-10-2025.

Therefore you are hereby informed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 09-10-2025 at 10.30 a.m., failing which the matter will be heard and decided in your absence.

By Order of the Court.

Place: ADONI,
Date: 16-08-2025.

K.S. Tabrez,
Advocate for the Petitioner, Adoni.

CHANGE OF NAME

I, VASANTHA KUMARI.V (VELDURTHI VASANTHA KUMARI) W/o. GOLLA GIRIDHAR YADAV, 78-B-6, New Krishna Nagar, Kallur (Mandal), Kurnool (Dist) AP. have changed my name to **GOLLA VASANTHA** W/o. GOLLA GIRIDHAR YADAV.

CHANGE OF NAME

I, VELDURTHI GIRIDHAR YADAV (GIRIDHAR YADAV .V) S/o. GOLLA PEDDA MADDILETY, 78-B-6, New Krishna Nagar, Kallur (Mandal), Kurnool (Dist) AP. have changed my name to GOLLA **GIRIDHAR YADAV** S/o. Golla Pedda Maddilety.

పొగలు లేసి కాలుతున్న బస్సు

బస్సులో చెలరేగిన మంటలు

- ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రయాణికులతో వెళ్తున్న ఆర్‌టిసి బస్సులో భారీ పొగతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే గుర్తించిన బస్సు డ్రైవర్ బస్సును నిలిపేసి బస్సులో ఉన్న వారందరినీ దింపి వేయడంతో ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. మంగళవారం ఉదయం ఆదోని డిపో చెందిన ఆర్‌టిసి బస్సు ఆదోని నుంచి కర్నూలుకు బయల్దేరింది. గోనెగండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ చివరకు చేరుకోగానే బస్సులో ఉన్నట్టుండి భారీ ఎత్తున పొగలు లేసి మంటలు చెలరేగాయి. గుర్తించి అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సును పక్కకు నిలిపేసి బస్సులో ఉన్న సుమారు 50 మందిని కిందికి దింపి వేయడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. విషయాన్ని గుర్తించిన స్థానికులు, యువకులు వెంటనే అప్రమత్తమై బిందెలు, బకెట్లలో నీటిని తెచ్చి మంటలను అదుపు చేశారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని బస్సులో మంటలను పూర్తిస్థాయిలో ఆర్పేశారు.

పింఛన్ల తొలగింపు బాధాకరం

- గడ్డం నారాయణరెడ్డి విమర్శ

ప్రజాశక్తి - నందవరం

అధికారులతో మాట్లాడుతున్న నారాయణరెడ్డి

పింఛన్లను తొలగించడం బాధాకరమని వైసిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం బాధితులతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. గతంలో వికలాంగులకు ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో సమగ్ర పరీక్షలు జరిపి, అధికారుల సిఫార్సుతో సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా వారికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని చెప్పారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఆ సర్టిఫికెట్లు తప్పు అని చాలామంది అర్హుల పింఛన్లు రద్దు చేసిందన్నారు. సర్టిఫికెట్లు చెల్లుబాటు అయ్యేలా చూడాలని, లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.

పాఠశాలను పరిశీలించిన ఎంపిడిఒ

పడిపోయిన పాఠశాల మెట్లను పరిశీలిస్తున్న ఎంపిడిఒ గీతావాణి

ప్రజాశక్తి - ఆస్పరి

ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని తంగరడోణ గ్రామంలో జడ్‌పిహెచ్ పాఠశాల కాంపౌండ్, మెట్లు పడిపోవడంతో మంగళవారం పరిశీలించినట్లు ఎంపిడిఒ గీతావాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాఠశాలలో పడిపోయిన కాంపౌండ్, మెట్లు అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఇంజినీర్ అసిస్టెంట్ తాయన్నను ఆదేశించారు. ఈ నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపించి వారి ఆదేశాల మేరకు తక్షణమే నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. వర్షాకాలం కావడంతో గ్రామంలో దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు డ్రెయినేజీ కాలువలు తీయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

జాతీయస్థాయి పోటీలకు హర్షద్ బాషా

- అభినందించిన గౌతమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కాకినాడ జిల్లా పిఠాపురంలో 14 నుంచి 17 వరకు జరిగిన జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో అద్భుత క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన ఎస్‌కె.హర్షద్ బాష 75వ జాతీయస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌కు కర్నూలు నుంచి ఎంపికయ్యారు. పంజాబ్‌లోని లూథియానాలో జరుగుతున్న టోర్నమెంట్‌కు కర్నూలు క్రీడాకారుడు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని, క్రీడాకారుడు ప్రస్తుతం సెయింట్ జోసెఫ్ కళాశాల స్టూడెంట్ అని, టిడిపి యువ నాయకులు గౌతంరెడ్డి, ఎన్‌విఆర్ లాడ్జి అధినేత వెంకట్ రెడ్డి హర్షద్ బాషాను ప్రత్యేకంగా అభినందించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ముస్తహీర్, ప్రతినిధులు సురేంద్రబాబు, వలీ, మధు పాల్గొన్నారు.

పలువురు అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రమోషన్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలల్లో పనిచేస్తున్న పలు విభాగాల అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా ప్రమోషన్ లభించింది. వీరికి కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తయింది. వారంలోపు సచివాలయం నుంచి ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. ప్రొఫెసర్ ప్రమోషన్ పొందిన వారికి కర్నూలు మెడికల్ కాలేజీ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్ మంగళవారం అభినందనలు తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వైకేసీ రంగయ్యకు ప్రొఫెసర్‌గా శ్రీకాకుళంకు, ఆర్థోపెడిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇలియాస్ బాషాను ప్రొఫెసర్‌గా నంద్యాలకు, ఆర్థోపెడిక్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ మోహన్ రెడ్డిని ప్రొఫెసర్‌గా కడపకు, పీడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డిని ప్రొఫెసర్‌గా నంద్యాల, రేడియో డయాగ్నస్టిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హరినాథ్ ప్రొఫెసర్‌గా నంద్యాలకు బదిలీ అయ్యారు.

'అన్నదాత సుఖీభవ'కు నేడు చివరి గడువు : ఎఒ

ప్రజాశక్తి - సిబెళగల్

అన్నదాత సుఖీభవ రాని రైతులు అర్హత కోసం దరఖాస్తు చేసుకోవడానికి బుధవారం చివరి గడువు అని ఎఒ మల్లేష్ కుమార్ తెలిపారు. మంగళవారం అన్నదాత సుఖీభవపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలంలో అన్నదాత సుఖీభవపై అపోహలు వీడాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి రైతుకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

చెంచు గిరిజన సమస్యలు పరిష్కరించాలి

- మంత్రికి ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు ఆశీర్వాదం వినతి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి, కమిషనర్‌కు కొమురం భీం ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం శ్రీశైలం మల్లికార్జున స్వామి అతిథి గృహంలో మంగళవారం వినతి పత్రం అందజేసి చెంచు సమస్యలపై మాట్లాడారు. ప్రధానంగా శ్రీశైలం ఐటిడిఎ పరిధిలో ఉన్న ప్రకాశం, గుంటూరు, ఉమ్మడి జిల్లాలైన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గతంలో ఎన్టీఆర్ ప్రభుత్వం చెంచు గిరిజనులకు ఇళ్లు నిర్మించి ఇచ్చినదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇంటిపై స్లాపులు పగిలిపోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు చెంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. ప్రభుత్వం కొత్త గృహాల నిర్మాణం చేపట్టాలని, కొంత మందికి ఇళ్ల స్థలాలు, ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి స్థలాన్ని కేటాయించి నిర్మాణం చేపట్టాలన్నారు. ఇప్పటికీ కొన్ని గూడెల్లో చినారుట్ల, ఎర్రగొండపాలెంలో ఇప్పటికి కరెంట్ లేదని, చెంచులు వన్య మృగాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరెంట్ లేని చోట కరెంటు స్తంబాలు ఏర్పాటు చేయాలని మంత్రికిని కోరారు. అటవీ హక్కుల చట్టం కింద చెంచులకిచ్చిన భూములకు అటవీశాఖ అధికారులు నిరాకరిస్తున్నారని, వ్యవసాయం చేసుకునేందుకు చెంచు కుటుంబానికి ఐదు ఎకరాల పొలం ఇవ్వాలని, అన్ని గూడెలలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని, గ్రామీణ ఉపాధి పని కల్పించాలని కోరారు. గతంలో ఐటిడిఎ ద్వారా చూపించడంతో చెంచుల్లో ఆసక్తిగా పని చేశారని, అయితే ఇప్పుడు జనరల్‌లో కలవడంతో చెంచులు పనికి పోయినా వారి అకౌంట్లో డబ్బులు పడడంలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. నందిగూడెంలో విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని, చెంచుల ఆరోగ్యాన్ని కాపాడాలని, గిరిజన సంక్షేమ హాస్టల్లో పౌష్టికాహారం పెంపొందించాలని, చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇల్లు కారుతున్నాయని, తక్షణమే యుద్ధ ప్రాతిపతికన ఇంటిపై కప్పుకోడానికి టార్పాలిన్ పట్టాలు మంజూరు చేయాలన్నారు. టీవల చిన్నారుట్ల గూడెంలో చిరుత పులి దాడి చేసిన గిరిజన బాలిక కుటుంబాన్ని ఆదుకుంటా మని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కొమురం భీం ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శు దంసాని వెంకటేశం, కుడుముల వెంకటేశం, కామేశ్వరి, భ్రమరాంబ, పార్వతి, వీరమ్మ, బయమ్మ, గురవమ్మ, దాసరి అంకన్న, మూగమ్మ, గువ్వల గురవయ్య, వెంకటయ్య ఉన్నారు.

ఆలయ భూముల పరిక్షణపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - మహానంది

సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్

ఆలయాల భూములు పరిరక్షించుకునేందుకు, ఆలయాల దర్శనాల కోసం వచ్చే భక్తుల దర్శనాల వసతి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాయలసీమ మల్టీ జోన్–2 రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్ర పరిధిలోని తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో రాయలసీమ మల్టీ జోన్–2 పరిధిలోని గ్రూప్ ఆలయాల ఇఒలతో మంగళవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆలయాల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆలయాలు పాడుబడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాన్యం భూములు అన్యాక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు పసిగడుతూ ఉండాలన్నారు. కొందరు ఇఒల పని తీరు బాగోలేదని, వచ్చే సమావేశానికి సరైన సమాచారంతోపాటు నివేదికలు సిద్ధం చేసుకుని తీసుకురావాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందుగా మహానంది పుణ్యక్షేత్రంలోని క్యూలైన్లు, దర్శన టికెట్ల కౌంటర్లను పరిశీలించారు. క్యూలైన్ల వద్ద భక్తులకు దర్శనానికి సంబంధించిన సైన్ బోర్డులు లేవని, ఆలయంలో పర్యవేక్షణ లోపించిందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా చూసుకోవాలని ఇఒ శ్రీనివాసరెడ్డికి సూచించారు. భక్తులు వెళ్లే క్యూలైన్లను, ప్రసాద తయారీ కేంద్రం, ప్రసాదాల కౌంటర్, తదితర వాటిని పరిశీలించారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవీ సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. ఆయన వెంట డిసి గురుప్రసాద్, మోహన్, ఎఇఒ మధు, సూపరింటెండెంట్‌లు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఉన్నారు.

గణేష్ నిమజ్జనంలో డీజేలకు స్వస్తి పలకాలి

ప్రజాశక్తి - బేతంచర్ల

2.ఉత్సవ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ నాగమణి

బేతంచర్లలో ఈ నెల 30న నిర్వహించనున్న వినాయక నిమజ్జనంలో డిజెలకు స్వస్తి పలకాలని, వినాయక విగ్రహం ఊరేగింపులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తహశీల్దార్ నాగమణి, ఇఒఆర్‌డి మల్లికార్జున, కమిషనర్ హరిప్రసాద్, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ రమేష్ బాబులు పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉత్సవ కమిటీ నాయకులు హుస్సేన్ రెడ్డి, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఆయా కాలనీల కమిటీ సభ్యులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 27 నుండి జరుగుతున్న వినాయక చవితి పండగ సందర్భంగా మండలంలో 32ఏళ్లుగా వినాయక విగ్రహాలు ఆయా కాలనీలలో ప్రతిష్ఠించి 3 లేదా 4రోజుల్లో వినాయకుడిని నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగానే విగ్రహాల ఊరేగింపులు మేళ తాళాలు డీజేలు వినియోగించడంతో వృద్ధులు, పసిపిల్లలు, గుండె సమస్యలు ఉన్నవారు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డీజేలను పూర్తిగా నిషేధించడం, అలాగే మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని సూచించారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో విద్యుత్ శాఖ నుండి మధుసూదన్ రెడ్డి, రెవెన్యూ శాఖ ఆర్‌ఐ హేమంత్ కుమార్ రెడ్డి, ఇఒఆర్‌డి మల్లికార్జున, మున్సిపల్ ఎఇ తేజ, గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు నాగ మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మద్దయ్య, కంటి మధు, మల్లు సుబ్బారెడ్డి, మల్లికార్జున, ఈశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

పాడైన రోడ్ల గురించి పట్టించుకోరా..? : సిపిఎం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

పాడైన రోడ్ల గురించి పట్టించుకోరా అంటూ సిపిఎం నాయకులు ప్రశ్నించారు. మంగళవారం సిపిఎం బృందం గుంతలు పడిన రోడ్డును పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వర్గసభ్యులు కె.సుధాకరప్ప, నగర కమిటీ సభ్యులు ఎంసి.ఆనంద్, ఎస్.హుస్సేన్ బాష, సుందరయ్య నగర్ కార్యదర్శి ఇ.రామాంజనేయులు, వి.విజయ్ కుమార్ మాట్లాడారు. కల్లూరు 32వ వార్డు ముజఫర్ నగర్ నీళ్ల ట్యాంకు ఎదుట మాదిరాజు నగర్ మసీదు రోడ్డు ప్రారంభంలో అడుగు లోతు గుంతలు పడి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, విద్యార్థులు కింద పడిపోతున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇదే దారి గుండా పందిపాడు ఇందిరమ్మ కాలనీకి వెళ్లాలని, కాలనీలో కనీస వసతులు లేకపోవడంతో వారం రోజులుగా కురుస్తున్న వర్షంతో కాలనీ అంతా బురదమయమై బయటికి కూడా రాలేని పరిస్థితి ఉందని చెప్పారు. అక్కడ 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, తాగునీరు తెచ్చుకోవాలంటే.. నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలంటే బురదలో దాటుకుంటూ కింద పడుతూ లేస్తూ తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. కనీసం మెయిన్ రోడ్డు వేయాలని మున్సిపల్ అధికారులను, కలెక్టర్‌ను, ఎమ్మెల్యే గౌరు చరితను కోరినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి, బాష, మాదన్న, ఓబులేసు పాల్గొన్నారు.

ముడుమలకుర్తిలో పొలం పిలుస్తోంది



ప్రజాశక్తి- కోడుమూరు రూరల్

మండలంలోని ముడుమలకుర్తి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. జి మనోహర్ పొలంలో పత్తి పంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ మాట్లాడుతూ అధిక వర్షాలకి పత్తి పంటలో నీరు నిల్వ ఉన్నచో వాటిని కాలువల ద్వారా బయటికి పంపాలని సూచించారు. అలాగే పత్తి పంటలో ఎరుపు రంగు ఆకులను గమనించడం జరిగినదని, నివారణకు గాను ఎకరాకు బోరాన్ 250 గ్రాములు మెగ్నీషియంను ఎకరాకు కేజీని స్ప్రే చేయవలసిందిగా తెలిపారు. రైతులందరూ అధికారుల సూచనలు అన్నింటిని పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి

- ఫర్టిలైజర్ ఫర్టిలైజర్ షాపుల్లో ఎడిఎ తనిఖీలు

ప్రజాశక్తి - పత్తికొండ

రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని పత్తికొండ ఎడిఎ మోహన్ విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీమురళీ, వెంకటేశ్వర, శరణ్య ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుకు కాలం చెల్లిన మందులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పత్తికొండ ఎఒ వెంకట్రాముడు, విస్తరణాధికారి రియాజ్ బాష పాల్గొన్నారు.

ఓర్వకల్లు వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విధులను సక్రమంగా నిర్వహించని వార్డెన్ సుంకన్నను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధికను విద్యార్థి సంఘాల నాయకులు బి.మహేంద్ర బాబు, ఉదయ్, రవీంద్ర, శేఖర్, అయ్యన్న, శరత్, రాజీవ్, మాల వెంకటేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఓర్వకల్లు హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదన్నారు. విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురైనా వార్డెన్ పట్టించుకోలేదని పేర్కొన్నారు. హాస్టల్ వార్డెన్ సుంకన్నతో పాటు హెచ్‌డబ్ల్యుఒను సస్పెండ్ చేయాలన్నారు.

నదీతీరంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గంలోని తుంగభద్ర నదీతీరంలో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం హోస్పేట్ డ్యాం నుంచి అధికారులు తుంగభద్ర నది దిగువకు సుమారు నుంచి 1.5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు. తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోందని చెప్పారు. ప్రజలెవరూ నదిలోకి వెళ్లకూడదని, పశువుల కాపారులు, చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దిగువన ఉన్న సుంకేసుల రిజర్వాయర్ నుంచి కూడా నీటి విడుదల కొనసాగుతోందని, తీర ప్రాంత ప్రజలు ఎవరూ భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని కలుదేవకుంట, చిలుకలడోణ గ్రామాల మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొని అబ్దుల్ బాష (48) మృతి చెందినట్లు ఎస్‌ఐ శివాంజల్ మంగళవారం తెలిపారు. అబ్దుల్ బాష కుమారుడు జాఫర్ వలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జాఫర్ వలీ, పోలీసులకు వివరాల మేరకు... అబ్దుల్ బాషకు మతిస్థిమితం లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ తిరిగే వారు. సోమవారం రాత్రి భోజనం చేసి బయటకు వెళ్లారు. సొంత ఊరు ఎమ్మిగనూరుకు నడుచుకుంటూ వెళ్తుండగా రాత్రి 10.30 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్నట్లు తెలిసింది. చిన్న నారాయణ రెడ్డి పొలం వద్ద జరిగిన ఘటనలో తలకు బలమైన గాయం కావడంతో పాటు కాలు విరిగి చనిపోయారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

వారమైనా స్పందించని పిఎస్..!

- సచివాలయాన్ని ముట్టడిస్తాం : సిపిఎం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని బదినేహాల్ గ్రామంలో శుద్ధమైన నీరివ్వాలని కోరినా పంచాయతీ కార్యదర్శి స్పందించడం లేదని సిపిఎం మండల కన్వీనర్ ఈరన్న పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. వారం రోజుల క్రితం శుద్ధజలాలు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కార్యదర్శి స్పందించకపోవడంతో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. తాగునీరు శుద్ధి చేయకుండా ప్రజలకు సరఫరా చేయడంతో అనారోగ్యాలకు గురయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టడం లేదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. పద్ధతి మార్చుకొని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని చెప్పారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి : డిఎస్‌ఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనాపురం ఉదయ్ కోరారు. మంగళవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డులో బైఠాయించి నిరసన చేశారు. డిఎస్‌ఎఫ్ నాయకులు నరసింహులు, వినోద్, రవి కిరణ్, చిన్న, రామానాయుడు, శశి, అభిరామ్ పాల్గొన్నారు.

పొదుపు మహిళలకు డ్రోన్ యంత్రాలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

స్వయం సహాయక సంఘాల్లోని పొదుపు మహిళలకు వ్యవసాయానికి సంబంధించిన డ్రోన్, ఇతర యంత్రాలను అందజేస్తున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ మహిళా సంఘాల వార్షిక రుణ జీవనోపాధి కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించి వారి ఆదాయాన్ని పెంచాలన్నారు. సర్వే చేసి వారి అవసరాల మేరకు వార్షిక రుణ జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ఆయా శాఖల ద్వారా అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1.34 లక్షల మంది మహిళలకు వ్యవసాయ శాఖకు సంబంధించిన డ్రోన్లు, పవర్ స్ప్రేయర్లు, హార్వెస్టర్ యంత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పిఎంపిజిపి కింద కూడా రుణాలు ఇప్పించాలని కోరారు.

నేడు ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

- డిఎంహెచ్ఒ డాక్టర్ శాంతికళ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ఈనెల 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటామని డిఎంహెచ్ఒ డాక్టర్ పి.శాంతికళ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడారు. మలేరియా వ్యాధి దోమకాటు ద్వారా వ్యాపిస్తుందని 1897వ సంవత్సరం ఆగస్టు 20న సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నారని, అప్పటి నుంచి ఆగస్టు 20ని ప్రపంచ దోమల నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది థీమ్ 'మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాకు వ్యతిరేకంగా పోరాటాన్ని వేగవంతం చేయడం' అని చెప్పారు. మలేరియా వ్యాప్తిని అరికట్టి మలేరియా రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని తెలిపారు.